# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 21-12-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-12-21 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-12-22 | 2021-12-23 | 2021-12-24 | 2021-12-25 | 2021-12-26 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.6 | 29.8 | 29.9 | 29.9 | 29.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 17.5 | 17.5 | 16.6 | 16.8 | 16.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 90 | 86 | 89 | 88 | 89 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 59 | 58 | 56 | 57 | 55 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 2.0 | 11.0 | 4.0 | 3.0 | 2.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 20 | 10 | 10 | 10 | 20 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 1 | 0 | 0 | 0 | 0 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 29-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 16-18 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

నేలలో అధిక తేమ ఉండి డిసెంబరు మొదటి పక్షంలో వేరుశనగ విత్తని రైతులు డిసెంబరు రెండో పక్షంలో కూడా విత్తుకొనవచ్చును.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1073 వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. |
| వరి | • ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణకు 2 గ్రా. జింకు సల్ఫేట్ మరియు 10 గ్రా. యూరియా/లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| కంది | • ప్రస్తుతం కందిలో మరుకా మచ్చల పురుగు ఆశించి గూళ్ళు ఏర్పరచి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ 1 గ్రా. (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| ఫింగర్ మిల్లెట్ | ప్రస్తుత వాతావరణం రాగిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| నువ్వులు | ప్రస్తుతం నువ్వులు వేసుకోవడానికి సిద్ధపడుతున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17 మరియు శ్వేత వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | వరుసగా కురిసిన వర్షాలకు మామిడి తోటలలో పూత రావడం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున తోటలు బాగా ఆరిన తర్వాత మల్టీ-కె 10 గ్రా./లీ. నీటికి చొ.న 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |

## కోళ్లు ప్రత్యేక సలహా:

| కోళ్లు | కోళ్లు ప్రత్యేక సలహా |
|---|---|
| చికెన్ | • ప్రస్తుతం రాత్రి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు తగ్గుతూ ఉన్నందున కోళ్ళ షెడ్లలో సాధారణ ఉష్ణోగ్రతలు ఉండేలా ఇన్ఫ్రా రెడ్ బల్బులు గాని కృత్రిమ ఇంకుబేటర్ల ద్వారా గాని సాధారణ ఉష్ణోగ్రతలను ఉండేలా చూసి కోళ్ళ షెడ్లలో సరైన గాలి, వెలుతురు సోకేలా చర్యలు తీసుకోవాలి. |